# బిఆర్ఎస్ పార్టీ వికలాంగులకి అండగా నిలుస్తుంది

**- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** టిఆర్ఎస్ పార్టీ వికలాంగులకు అండగా నిలుస్తుందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓ వృద్ధ వికలాంగుడు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 15, అక్టోబర్ 2025
www.prajajyothinews.com



- మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే
- జూబ్లీహిల్స్ ఉపాయాన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి వినూత్న ప్రచారం
- ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపెనింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్

## మేడ్చల్ నియోజకవర్గంలో మాయం..

# జూబ్లీహిల్స్ లో ప్రత్యక్షం!



ేడ్చల్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఆ స్థానంలో జెండా పాతెందుకు విశ్వప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే ట్రబుల్ షూటర్ సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అలాగే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రచారం చేసేందుకు ఇప్పటికే రంగంలో దిగారం. అయితే తాజాగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుడైన చామకూర మల్లారెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ఎన్నికల స్టంట్ లో భాగంగా మల్లారెడ్డి తనదైన శైలిలో అక్కడి ఓటర్లతో మమేకమవుతున్నారు. నిత్యం వార్త కథనాలలో నిలిచే చామకూర మల్లారెడ్డి అదే తరహాలో హెయిర్ సెలూన్లో కస్టమర్లకు హెయిర్ కట్ చేస్తూ, టీ కొట్టులో చాయ్ అమ్ముతూ, చిన్నారులను తన భుజాలపై వేసుకొన్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా సమస్యలు వదిలేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో హడావిడి చేస్తుండడంపై పలువురు నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు. నియోజకవర్గంలోని సమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో స్టంట్స్ చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు వివరాలు 2లో..

# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర

శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడలో 49 లక్షలతో నిర్మిస్తున్న బిటీ రోడ్డు పరిశీలించిన ఇన్చార్జి కమిషనర్ శరత్ చంద్ర



4లో..

# వంద శాతం ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం చేరుకోవాలి

**- జడ్‌సీ హేమంత్ బోరడ్ ఐఎఎస్.**

సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింతగా కృషి చేయాలి




2లో..

# మేడ్చల్ నియోజకవర్గంలో మాయం.. జూబ్లీహిల్స్ లో ప్రత్యక్షం!

**మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే**
**జూబ్లీహిల్స్ ఉపాయాన్నిక నేపథ్యంలో**
**ఎమ్మెల్యే మల్లారెడ్డి వినూత్న ప్రచారం**
**ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపెనింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్**



**మేడ్చల్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఆ స్థానంలో జెండా పాతెందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే ట్రబుల్ షూటర్ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అలాగే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రచారం చేసేందుకు ఇప్పటికే రంగంలో దిగారం. అయితే తాజాగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుడైన చామకూర మల్లారెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ఎన్నికల స్టంట్ లో భాగంగా మల్లారెడ్డి తనదైన శైలిలో అక్కడి ఓటర్లతో మమేకమవుతున్నారు. నిత్యం వార్త కథనాలలో నిలిచే చామకూర మల్లారెడ్డి అదే తరహాలో హెయిర్ సెలూన్లో కస్టమర్లకు హెయిర్ కట్ చేస్తూ, టీ కొట్టులో చాయ్ అమ్ముతూ, చిన్నారులను తన భుజాలపై వేసుకొన్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా సమస్యలు వదిలేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో హడావిడి చేస్తుండడంపై పలువురు నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు. నియోజకవర్గంలోని సమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో స్టంట్స్ చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు..

**మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే**

మేడ్చల్ నియోజకవర్గంలోని పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఎన్నో సమస్యలు ఉన్నాయని స్థానికులు అంటున్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే మల్లారెడ్డి గాలికి వదిలేసి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షం అవడంపై నియోజకవర్గ ప్రజలనుండే కాకుండా నియోజకవర్గంలోని ఇతర ఇతర పార్టీల నాయకుల నుండి అసహనం వ్యక్తం అవుతుంది. ఎమ్మెల్యే మల్లారెడ్డి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను పట్టించుకోని పరిష్కరించడంలో విఫలమయ్యారని నియోజకవర్గ ప్రజలు ఆయనపై మండిపడుతున్నారు.

**ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపెనింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్**

మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పటికప్పుడు తనదైన శైలిలో ప్రజలను, ఆయన ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రవర్తిస్తుంటారు. తాజాగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వెళ్లిన ఆయన పలు కాలనీలు, బస్తీలలో పర్యటించి వినూత్న రీతిలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేశారు. మల్లారెడ్డి ఎక్కడికి వెళ్లినా ఆయన చేసే పనులు వీడియోల రూపంలో ఎవరో ఒకరు చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడంతో అవి వైరల్ గా మారడం సహజంగా చూస్తూనే ఉంటారు. అయితే తాజాగా ఆయన నిర్వహించిన ప్రచారం వీడియోలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే మల్లారెడ్డి ఉన్నపలంగా స్పందించి ఎక్కడెక్కడ ఏం సమస్యలు ఉన్నాయో వాటిపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే మల్లారెడ్డిని విజ్ఞప్తి చేస్తున్నారు.



## వంద శాతం ఆస్థి పన్ను వసూళ్ల లక్ష్యం చేరుకోవాలి

**- జడ్‌సీ హేమంత్ బోర్డ్ ఐఏఎస్.**
**సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింతగా కృషి చేయాలి**






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్‌లో ఆస్థి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని డాకెట్స్?లలో సాధారణ పురోగతి నమోదవుతున్నదని వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జోన్ పరిధిలో ఆస్థిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు, పన్ను విభాగం ఏఎంసీలు, ట్యాక్స్? ఇన్స్?పెక్టర్లుతో జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్, మంగళవార జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోన పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు, ఆర్‌సీపూర్ సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు. అనంతరం జడ్‌సీ హేమంత్ బోర?డే ఐఏఎస్ మాట్లాడుతూ...2025-26 ఆర్థికక సంవత్సరానికి గాను రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధరణ కాగా ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు, పలు ఎన్నికలు,పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్ల పురోగతి మందగించిందని,ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి,చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళ్లు ఆశాజనకంగా లేవని, సంబంధిత ఏఎంసీలు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతం అయ్యేలా చూడాలని జడ్‌సీ హేమంత్ బోర?డే ఐఏఎస్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్థిపన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేసారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని, అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డ్ ఐఏఎస్ పేర్కొన్నారు. ఆస్థిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.

## రెజిమెంటల్ బజార్‌లో రోడ్డు త్రవ్వకాల పనుల పై కార్పొరేటర్ కొంతం దీపిక పర్యవేక్షణ

**డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయండి అధికారులకు ఆదేశాలు**





**సికింద్రాబాద్, అక్టోబర్ 14: (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ ప్రాంతంలో కొత్త సీసీ రోడ్ వేసే పనుల కోసం జరుగుతున్న రోడ్డు త్రవ్వకాల పనులను కార్పొరేటర్ కొంత దీపిక ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గురుద్వారా పక్కలైన్ లో జరుగుతున్న వర్షపు నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) పనులను కూడా పరిశీలించారు. ఈ పనుల టు చాలా నెమ్మదిగా జరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. మధవ నర్సింగ్ హోమ్ సమీపంలో దెబ్బతిన్న మాన్‌హోల్ నిర్మాణ పనులు కూడా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డివిజన్ అధ్యక్షులు జీతు, ప్రశాంత్, జనరల్ సెక్రటరీ నరేందర్, ఓబీసీ అధ్యక్షుడు రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వికలాంగులకి అండగా నిలుస్తుంది....

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** టిఆర్ఎస్ పార్టీ వికలాంగులకు అండగా నిలుస్తుందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓ వృద్ధ వికలాంగుడు శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని కలిసి తన దయనీయ పరిస్థితులను వివరించాడు. వెంటనే స్పందించిన ఆమె ఒక వారం రోజుల్లో తమ సొంత నిధులతో బ్యాటరీ తో నడిచే మూడు చక్రాల వాహనాన్ని అందిస్తామన్నారు. మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..



## బిఆర్ఎస్ పార్టీ బి ఫామ్ అందుకున్న మాగంటి సునీత

**- మాగంటి సునీతను ప్రజలు ఆశీర్వదిస్తారు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ వెల్లడి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత కు మంగళవారం బీ-ఫామ్ ను పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు గౌడ్ ప్రధాన పాత్రలో పాల్గొని మాగంటి సునీత కు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనమాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ విజయం ఖాయం అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని మళ్లీ ప్రజాలు మాగంటి సునీతను ఆశీర్వదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఇతర పార్టీ నాయకులు, మాగంటి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. పద్మారావు గౌడ్ నాయకత్వంలో సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ఈ ఉప ఎన్నిక ప్రచారానికి సిద్ధమవుతున్నారు తెలిపారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**- పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, భక్తులు**





**శామీర్ పేట్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవం లో భాగంగా అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా యాష్కి కుటుంబ సభ్యులు, గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిపారు. ఈ కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం అమ్మవారికి ఘటం తీసుకువెళ్లారు. అనంతరం భక్తుల కోలాహలం, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణ ల మధ్య అమ్మ వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి సూర్య బోనం సమర్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భం గా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయానికి జిల్లా ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి ఎల్లమ్మ అమ్మవారును అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు.

**పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం....**

కాగా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా యాష్కి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ఎల్లమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# బూత్ స్థాయి ప్రచారమే విజయానికి మూలం

**నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత**

**జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరాలి**

**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో బీజేపీ కార్యాలయం లో బిజెపి బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో యువత, బిజెపి కార్యకర్తలు,నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలపై బూత్ కమిటీ సభ్యులు చేపట్టవలసిన కార్యక్రమాలను,బిజెపి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బూత్ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం పై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు బూత్ స్థాయిలో ప్రతి ఓటర్ ను కలవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెల్లాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. రెండు పార్టీల పాలనలో ప్రజలు విసిగిపోయి బిజెపి వైపు చూస్తున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడ్డ వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అలా కష్టపడ్డ వారిని మంగళవారం ఈ బూత్ స్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. పదవులు దక్కించుకున్న వారికి అభినందనలు తెలుపుతూ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఓ బి సి మోర్చా అధ్యక్షులు రాకేష్, ఉపాధ్యక్షులు కులదీప్ సింగ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సునీల్ సింగ్,ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్యామ్ రాథోడ్,ఉపాధ్యక్షులు నర్సింగ్ నాయక్,జనరల్ సెక్రెటరీ శ్రీశైలం,ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపాల్,జనరల్ సెక్రెటరీ సహదేవ్, ట్రెజరర్ సాయినాథ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు వంశీ గౌడ్, విక్రమ్ గౌడ్,జనరల్ సెక్రెటరీ విష్ణు, రాకేష్ గౌడ్, సెక్రెటరీ జ్ఞానేశ్వర్, ట్రెజరర్ సాయితేజ. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకురాలు శ్రీమతి వరలక్ష్మి ధీరజ్,ఉదయలక్ష్మి,అసవరి,సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, నరసింహారావు, సురేష్,అశోక్,సంజీవ,నరేందర్ ముదిరాజ్, నరేందర్ యాద్,శ్యామ్ యాదవ్, కిషన్ గౌలి, బబ్లూ సింగ్,దినేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,సుమన్ ,ప్రకాశ్,సామ్రాట్ గౌడ్,శ్రీను,రాజు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఖానా మెట్ లో మైనార్టీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్



**- ఫంక్షన్ హాల్ కు శంకుస్థాపన చేసిన పి ఎస్ సి చైర్మన్ గాంధీ**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** ఖానమేట్ లో 2000 గజాల లో రూ. 1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించబోయే శేరిలింగంపల్లి మైనారిటీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో 2000 గజాల లో రూ. 1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించబోయే మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకై కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని,అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారు అని,ముస్లిం సమాజం కోసం అందరికి అందుబాటులో ఉండే విదంగా,అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను 2000 గజలలో నిర్మించడం జరుగుతుంది అని,మంగళవారం శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేద,మధ్యతరగతి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో ,అదునుతంగా ప్రయివేట్ ఫంక్షన్ హాల్లకు దీటుగా నిర్మిస్తున్నామని, పేద ,మధ్యతరగతి ప్రజలు పెళ్లి లు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు ,దీపాలు ,విశాలమైన హాల్,అధునూతన టైల్స్,పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మిస్తున్నామని, ఈ ఫంక్షన్ హాల్ మైనార్టీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,మైనారిటీల అభివృద్ధి మరియు సమస్యల పై చర్చించుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు,బర్త్ డే పార్టీలు,వివాహాలు, పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది అని,సభలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం ఉపయోగపడుతుంది అని, మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము పై అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది. తన దృష్టికి వచ్చిన.ఏ చిన్నసమస్యనైనా పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,మైనారిటీ సోదరులు, నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**శంషాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ శరత్ చంద్ర**

**శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడలో 49 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్లు పరిశీలించిన ఇన్చార్జి కమిషనర్ శరత్ చంద్ర**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని శంషాబాద్ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ నుండి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ వరకు 49 లక్షల నిధులతో 18 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్న 800 మీటర్ల బ్లాక్ టాప్ రోడ్డు పనులను మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అభివృద్ధి పనులను నణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, నాణ్యత లోపాలు తలెత్తితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో మిగిలి ఉన్న రోడ్లు అన్నింటిని అంచాలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాజిత్, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగర్ లోని పలు హెూటల్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు

**పరిశుభ్రత పాటించని పలు హెూటళ్లకు 28 వేల జరిమానా విధింపు**

**అపరిశుభ్రంగా హెూటళ్ళు నిర్వహిస్తే చర్యలు తప్పవు**

**-బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి**






**రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** అపరిశుభ్రంగా హెూటల్లు నిర్వహిస్తే చర్యలు తప్పవని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు హెూటళ్లపై మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాలతో మంగళవారం సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. హెూటళ్లలో శుభ్రత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న హెూటళ్లకు 28 వేల జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి హెూటల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మటన్, చికెన్, కూరగాయలు లాంటివి రోజువారీ తెచ్చుకొని వాడుకోవాలన్నారు. రిఫ్రిజిరేటర్ లో నిలువ ఉంచి వంటకాలు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జరిమానా విధించిన హెూటల్లో మరోసారి శుభ్రత ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కోటలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# పార్కుస్థలమును అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలి

**పార్కును కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసిన స్థానిక జిహెచ్ఎంసి బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ పరిధిలోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న చత్రపతి శివాజీ పార్కునులి అక్రమంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్లో శ్రీపురం కాలనీ ఉంది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 200 లో ఈ కాలనీ ఉంది. 1967లో కాలనీ లేఅవుటు ఏర్పాటు చేసిన సందర్భంలో సుమారు 5000 గజాల స్థలాన్ని పార్కు కోసం మరియు కొన్నిచోట్ల కమిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టడం జరిగింది. అందులో భాగంగా పార్కుస్థలములో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు వెచించి పార్కు స్థలమును అభివృద్ధి చేయడం జరిగింది. అట్టి స్థలములను కొందరు వ్యక్తులు వనస్థలిపురం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది కావున ఇట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను వెంటనే రద్దుచేసి కాలనీ వాసులకు న్యాయం చేయాలని మరియు తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పైన మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తుల పైన చట్టపరమైన మరియు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరడం జరిగింది. స్పందించిన మంత్రిగారు త్వరలోనే సంబంధిత వ్యక్తులపై మరియు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పైన పూర్తి విచారణ జరిపించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రెడ్డి, పాశం విట్టల్ రెడ్డి, కల్లు విష్ణు వర్ధన్ రెడ్డి,కండె రాజేందర్, చిగురింత శ్రీధర్ రెడ్డి ,జెల్ల రాములు మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**-నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజామున తిరుమలలో విఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎల్లని వెంకటేష్ గౌడ్,యాదయ్య,గోకరి శ్రీశైలం గౌడ్ అనేగౌని శ్రీధర్ గౌడ్,మామిడి ప్రవీణ్ గౌడ్,ఆనెగోని అరుణ్ గౌడ్,నందు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనతో పాటు వచ్చిన స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారి ఆశీస్సులు కోరుకున్నాట్లు అని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక**

**ఎంజెపిటి విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన**



**యాచారం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో గుండె కొట్టుకోవడం ఆగిపోయిన సమయాల్లో సిపిఆర్ చేయడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. యాచారంలోని ఎంజెపిటి బాలికల పాఠశాలలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. శ్వాస తీసుకోవడం లేదా గుండె కొట్టుకోలేని పరిస్థితుల్లో చేసే అత్యవసర ప్రథమ చికిత్స సిపిఆర్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిపోవడం జరిగినప్పుడు గుండెపోటు ఉన్న వ్యక్తులకు అత్యవసర సమయాల్లో సిపిఆర్ చేయడం ముఖ్యమని చెప్పారు. గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు గుండె కొట్టుకునే చర్యను వెంటనే పునరుద్ధరించడంతోపాటు అత్యవసరంగా ప్రాణాలను రక్షించే విధానమే సిపిఆర్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు సిపిఆర్ అనుకూలంగా ఉంటుందన్నారు. ఈనెల 13 నుంచి 17 వరకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కర్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ ఎసులు పూజారి హనుమయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి , శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

**పోలీస్ అధికారులు, యువతతో కలిసి పాల్గొన్నారు**



**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ పరిధిలో మాదకద్రవ్యాలు అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమాన్ని కవాడిగూడ సత్వా మాల్, బంసీలాల్‌పేట్ సీసీ నగర్ ప్రాంతాల లో గాంధీనగర్ పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ , సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఆదేశాల మేరకు చేపట్టామని గాంధీనగర్ ఇన్స్పెక్టర్ బోస్ కిరణ్ తెలిపారు. ముఖ్యంగా యువత ఈ డ్రగ్స్ అక్రమ రవాణాల పై జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ హరిష్ ఇతర సెక్టార్ అధికారుల యువతకు సూచించారు. ప్రజల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, యువతను ఆరోగ్యకరమైన జీవన విధాన వైపు మళ్లించేలా సూచనలు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా పటాకులు అమ్మితే కఠిన చర్యలు

**- జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య**



**శామీర్ పేట్, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి)** దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలి కంగా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసు కునేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని,అనుమతి లేకుండా పటాకులు విక్రయించిన వారి పై కఠిన చర్యలు చేపడు తున్నట్లు జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ స్పష్టం చేశారు. పటాకులు దుకాణాల పర్మిషన్ కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. బాణ సంచా అమ్మకాలకు దుకాణదారులు 16వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండాపటాకుల షాపులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు తిరస్కరించబడుతాయనీ సీఐ గోపగాని గురువయ్య స్పష్టంచేశారు. వివం లకు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని అయన తెలిపారు తెలిపారు.

## లోకకళ్యాణమే పాదయాత్ర పరమార్థం

**- గురుస్వామి శ్రీనివాసులు**

**- అయ్యప్ప దీక్షపరులకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీనివాస్ రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 14(ప్రజా జ్యో తి) :**అయ్యప్ప స్వామి భక్తుల మహా పాదయాత్ర పలుగుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప సన్నిధి వరకు గురుస్వామి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మూడవరోజు మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ షిరిడి సాయి ఆశ్రమాన్ని చేరుకున్నారు. అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు పలుగుట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దేవులపల్లి చిన్న శ్రీనివాస్ రెడ్డి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి శ్రీనివాసులు మాట్లాడుతూ..లోక కళ్యాణమే అయ్యప్ప స్వాముల పాదయాత్ర పరమార్థం అని అన్నారు. అన్నదాత శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అష్టైశ్వర్యాలు సిద్ధించాలని మనసా వాచ కోరుకుంటూ స్వాములు అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ స్వామి వెంకటేశ్వర స్వామి మురళి స్వామి మహేందర్ గౌడ్ స్వామి రాజు గౌడ్ స్వామి శ్రీనివాస్ గౌడ్ స్వామి నస్కల్ వెంకటేష్ గురు స్వామి శివ స్వామి విష్ణు స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి లో ఫిల్టర్ కూల్ డ్రింక్ వాటర్ అందుబాటులో లేక రోగులు నిరాశ

**తక్షణమే ఫిల్టర్ కూల్ డ్రింక్స్ వాటర్ ను అందుబాటులోకి తీసుకురావాలి**

**ఆస్పత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు**




**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** గాంధీ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువుల కోసం మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిల్టర్ కూల్ డ్రింక్ వాటర్ ప్లాంట్ ప్రారంభమైనప్పటికీ, అది ఇంకా రోగుల కోసం అందుబాటులోకి రాలేదు. గత నాలుగు రోజుల క్రింద ఆసుపత్రి ప్రధాన గేటు సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ మానవీయ కోణంలో ఆసుపత్రికి వచ్చే రోగులు వారి బంధువులకు తాగునీరు, ఫిల్టర్ కూల్ డ్రింక్స్ అందించేందుకు ఏర్పాటు చేశారు . అయితే ఈ ప్లాంట్ ప్రారంభమైనప్పటికీ ఆస్పత్రిక వచ్చేవాళ్లు తాగటానికి వెళ్ళినా నీళ్లు అందుబాటులో లేక నిరాశతో తిరిగి వెనక్కి వెళ్లుతున్నారు. ఫిల్టర్ కూల్ డ్రింక్ వాటర్ కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఈ సమస్య గురించి ఎవరిని అడగాలో తెలియక అయోమయంలో పడుతున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి తాగునీరు అందించటం అత్యవసరము అని ఈ ప్లాంట్ ఏర్పాటయినప్పటికీ వాటర్ అందుబాటులో లేకపోవడం తో ప్రజలు విమర్శిస్తున్నారు. మంచుకొండ ఫౌండేషన్ ఈ ప్లాంట్ ద్వారా రోగుల కోసం మంచి నీటి అందించాలని ఉద్దేశం మంచిదైనప్పటికీ వాస్తవ రూపం లో అందుబాటులో లేకడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గాంధీ ఆస్పత్రికి వచ్చే రోగులు వారి బంధువులు ఫిల్టర్ కూల్ డ్రింక్స్ వాటర్ ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఏర్పాటుచేసిన ఫౌండేషన్ వారి ని, ఆసుపత్రి యంత్రాంగం ని కోరుతున్నారు. ఫిల్టర్ కూల్ డ్రింక్స్ వాటర్ అందుబాటులోకి వస్తే పేద ప్రజల దప్పిక తో పాటు బయటికి వెళ్లి కూల్ వాటర్ బాటిల్ డబ్బులు పెట్టి కొనాల్సిన అవసరం ఉండదని తెలిపారు.

# ఏఐజి హాస్పిటల్స్‌లో ఎఫ్ ఎల్ ఓ నిర్వహించిన హెల్త్ కాన్‌క్లేవ్ వెల్‌నెస్ 360

**వైద్యంలో తదుపరి విప్లవాత్మక అంశం 'గట్ మైక్రోబయోమ్**

**డా. డి. నాగేశ్వర్ రెడ్డి, చైర్మన్ చీఫ్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఏ ఐ జి హాస్పిటల్స్**

**మన ఆరోగ్యం గుండె, మూత్రపిండాలు లేదా ఊపిరితిత్తులతోనే కాదు గట్ హెల్త్ మీద ఆధారపడి ఉంటుంది: డా. నాగేశ్వర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ చాప్టర్,ఏ ఐ జి హాస్పిటల్స్‌తో సంయుక్తంగా,గచ్చిబౌలిలోని వారి ప్రాంగణంలో హెల్త్ కాన్‌క్లేవ్ వెల్‌నెస్ 360 పేరుతో మహిళల ఆరోగ్యంపై సదస్సును మంగళవారం నిర్వహించింది. స్వాగత ప్రసంగంలో ఎఫ్ ఎల్ ఓ హైదరాబాద్ చైర్‌పర్సన్ శ్రీమతి ప్రతిభ కుందా మాట్లాడుతూ...ఆరోగ్యం అనేది వ్యాధి లేమి మాత్రమే కాదుబీ అది మన శరీరం, మనసు, ఆత్మఉన్నప్పుడు నిజమైన ఆరోగ్యం అవుతుంది. అదే 360 డిగ్రీల వెల్‌నెస్ శక్తి అని పేర్కొన్నారు. ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డా.డి. నాగేశ్వర్ రెడ్డి (చైర్మన్ %డ% చీఫ్ ఆఫ్గ్యా స్ట్రోఎంటరాలజీ,,డా.జి.వి.రావు (చీఫ్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ), డా. రూమా సిన్హా (సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, అపోలో హెల్త్ సిటీ), డా. టీ. సుబ్రమణేశ్వర రావు (సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్),డా.శ్రీనివాస్ కిషోర్ సిస్టా (డైరెక్టర్ %డ% హెడ్, ఈ ఎన్ టి డిపార్ట్‌మెంట్, ఏఐజి) పాల్గొన్నారు. డా.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వైద్యంలో తదుపరి పెద్ద మార్పు గట్ మైక్రోబయోమ్ రంగంలో వస్తుంది. మన శరీరంలోని ప్రతి అవయవం మీద దీని ప్రభావం ఉంటుంది. మనం తినే ఆహారాన్ని ఇది జీర్ణం చేసి శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుంది,అని చెప్పారు. ఆయన ఒక ఆసక్తికర ఉదాహరణ తెలిపారు. ఒక స్నేహితుడి బంధువు మద్యం సేవించకపోయినా,డ్రంకన్ డ్రైవింగ్ కేసులో పట్టుబడ్డాడు. తరువాత పరీక్షల్లో అతనికి 'ఆటో–బ్రూవరీ సిండ్రోమ్ అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు తేలింది గట్ బ్యాక్టీరియా అసమతుల్యత వల్ల కడుపులోనే ఆల్కహాల్ ఉత్పత్తి అవుతుంది. వైద్యపరంగా నిరూపించబడిన తరువాత కేసు నుంచి అతను విముక్తి పొందాడు. మీరు తగిన ఆహారం తీసుకుంటూ,వ్యాయామం చేస్తూ కూడా బరువు తగ్గకపోతే అది చెడు బ్యాక్టీరియాల కారణం కావచ్చు. కొన్ని బ్యాక్టీరియా మనల్ని అలసటగా మారుస్తాయి, మరికొన్ని సజీవంగా ఉంచుతాయి,అని తెలిపారు. "ఇంట్లో తయారు చేసే పెరుగు (యోగర్ట్) ప్రోబయోటిక్, అలాగే ఫైబర్‌యుక్త ఆహారం ప్రీబయోటిక్‌గా పనిచేస్తాయి,అని సూచించారు. అదేవిధంగా, త్వరలో ఏఐజి లో స్మార్ట్ టాయిలెట్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇవి మూత్రం, మలాన్ని ఆటోమేటిక్‌గా సేకరించి విశ్లేషించే సాంకేతికతతో పనిచేస్తాయి. భారతదేశంలో మొదటిసారిగా ఇలాంటి టాయిలెట్లు ఏర్పాటు అవుతాయి,అని తెలిపారు. డా.జి.వి.రావు మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైద్యంలో విస్తృతంగా ఉపయోగపడుతోంది. ఏ ఐ నేర్చుకున్న వైద్యులు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యత పొందుతారు. కృత్రిమ వినియోగం వల్ల ఏదైనా వైద్య పరమైన తప్పిదం జరిగితే ఆ నిర్ణయం,బాధ్యత వైద్యునిదే,అన్నారు. విటమిన్ డి,ఫ్యాటీ యాసిడ్స్ మినహా మిగిలిన సప్లిమెంట్స్ తప్ప ఏ ఇతర సప్లిమెంట్స్ అధికంగా వాడకూడదని హెచ్చరించారు. డా. రూమా సిన్హా మాట్లాడుతూ... మహిళలు సాధారణంగా గర్భధారణ సమయంలో మాత్రమే గైనకాలజిస్టును సంప్రదిస్తారు. ప్రతి మహిళ ఐదు కీలక అంశాలను క్రమం తప్పకుండా గమనించాలి అబ్నార్మల్ యుటెరైన్ బ్లీడింగ్ (అసాధారణంగా రక్తం పోవడం), పి సి ఓ ఎస్,పెల్విక్ పెయిన్, మెనోపాజ్ %డ% ఆస్టియోపోరోసిస్, మరియు యూరినరీ ఇన్‌కాంటినెన్స్ అన్నారు.

# హెూంగార్డు మూలి కృష్ణకు ఉత్తమ సేవా పురస్కారం

**పురస్కారం అందజేసిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి**

**అవార్డు లభించడం పట్ల గ్రామస్తుల బంధువుల హర్షం**

**కృష్ణ అందుకున్న అవార్డు ఆదర్శంగా నిలవాలి**

**లభించిన పురస్కారంతో మరింత బాధ్యత పెరిగింది**





**యాచారం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ) :** హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న కురుమిద్దకు చెందిన మూలి కృష్ణకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం లభించింది. శాంతిభద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించడంతో మూలి కృష్ణకు పురస్కారంతోపాటు మెడల్ ను తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినంది ంచారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి కృష్ణ అందుకున్న అవార్డు ఆదర్శంగా నిలవాలని అన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరిం చినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు. ప్రభుత్వం.. హెూంగార్డుగా తన సేవ లను గుర్తించి అందించిన పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని కృష్ణ అన్నారు. పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అవార్డు పొందడంతో గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం వ్యక్తం చేశారు. కృష్ణ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ స్థాయి ఏషియన్ త్రోబాల్ చాంపియన్ క్రీడా పోటీలకు ఇండియా కెప్టెన్ గా లింగాపూర్ వికలాంగ క్రీడాకారుడు ఎంపిక

**- డిసెంబర్ లో శ్రీలంకలో జరుగనున్నాయి**

**- ఎంపికైనందుకు జాతీయ స్థాయి త్రోబాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆల్బర్ట్ ప్రేమ్ కుమార్, కోచ్ సింగారపు బాబు లకు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారుడు**

**శామీర్ పేట్, అక్టోబరు 14 (ప్రజాజ్యోతి)**శ్రీలంక లోని రతనూరా రాష్ట్రంలోని గ్రౌండ్స్లో జరుగనున్న మొదటి ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ గిరిజన తండాకు చెందిన వికలాంగ అంతర్జాతీయ క్రీడాకారుడు దీరావత్ మహేష్ నాయక్ ఎంపికయ్యారు. మంగళవారం ప్వారా జాతీయ స్థాయి కోచ్ సింగారపు బాబు వెల్లడించారు. ఈ మొదటి ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ క్రీడాపోటీలను శ్రీలంక దేశంలోని రతన్ పూరాలో డిసెంబర్ 8 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. ఈ త్రోబాల్ చాంఫియన్షిప్ పోటీలకు గాను భారతదేశ త్రోబాల్ క్రీడా జట్టుకు అం తర్జాతీయ క్రీడాకారుడు మహేషా నాయక్ను కెప్టెన్గా దివ్యాంగా త్రోబాల్ ఫెడరేషన్ (ప్యారా) స్పోర్ట్స్ ఆథార్జి వారు నియమించినట్లు కోచ్ వివరించారు. కాగా ఏషియన్ త్రోబాల్ పోటీలకు భారతదేశం తరపున తనను కెప్టెన్గా ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపిక చేసినందుకుగాను జాతీయ స్థాయి త్రోబాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆల్బర్ట్ ప్రేమ్ కుమార్ కు, జాతీయ స్థాయి త్రోబాల్ కోచ్ సింగారపు బాబు లకు క్రీడాకారుడు మహేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. తాను విలకలాంగుడనైనప్పటికి క్రీడల్లో ప్రోత్సహిస్తు, అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్న ఏషియన్ త్రోబాల్ పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక కావడానికి తనతల్లిదండ్రులే మూలకారణమని, తన తల్లిదండ్రుల రుణాన్ని తీర్చుకోలేనని క్రీడాకారుడు మహేష్ నాయక్ తెలిపారు. తాను శ్రీలంకలో



జరుగనున్న ఏషియన్ క్రీడాపోటీల్లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి త్రోబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో రాణించి బంగారు పథకాన్ని సాధించడానికి పట్టువదలకుండ కృషిచేస్తానని, దేశానికి గొప్ప పేరును తీసుకవస్తానని అంతర్జాతీయ క్రీడాకారుడు మహేష్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇసుక పర్మిషన్ రద్దు చేయాలి

**తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన గ్రామస్తులు**

**బషీరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవాంద్గి కాగ్న నుండి ప్రభుత్వ పనులకు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇసుక తీసుకు వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వకూడదని, ఇక్కడ గత పది సంవత్సరాల నుండి ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది ఇక్కడ పర్మిషన్ ఇస్తే ఇష్టం వచ్చినట్లు ఇస్కాన్ తోడేస్తున్నారు కాబట్టిన వాంద్గి గ్రామస్తులు మంగళవారం రోజు తహసిల్దార్ కి ఇసుక పర్మిషన్ ఇవ్వదని వినపత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాసరెడ్డి, గోపాల్, మొగులప్ప, ప్రతాపరెడ్డి, గ్రామ పెద్దలు,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఏడు బూతుల ముఖ్య కార్యకర్తల సమావేశం

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార వేళ ఎర్రగడ్డ డివిజన్లో బీఆర్ఎస్ శక్తి సమీకరణం**



**బోయిన్ పల్లి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ పల్లా రాజేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతీ బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్వహించారు. ఈ సమావేశంలో ఎర్రగడ్డ డివిజన్ సెక్రటరీ షరీఫ్ భాయ్, ఇజాజ్ భాయ్, కారి సాబ్, 119వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రటరీ హరినాథ్, దినేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**హైదరాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పల్లపోలు హరినాథ్ రెడ్డి ప్యానల్ అత్యధిక మెజారిటీతో గెలిచింది. టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో హరినాథ్ రెడ్డి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం నిజాం క్లబ్ లో జరిగిన 2025-27 నూతన కమిటీని టాక్స్ ప్రాక్టిషనర్స్ ఘనంగా సన్మానించారు. కార్యవర్గంలో ఉపాధ్యాక్షులుగా కె.హుస్సేన్ వలి, ఎం.రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైర రమేష్, కోశాధికారిగా సాదు రామారావు, ఉప కార్యదర్శులుగా బాగుల శ్రీనివాస్, జి.రమేష్, ఈసీ మెంబర్స్ గా ఎం.వి.ఎల్. నరసింహారావు, షైక్ ఏజాజ్, కేవీ.రామశాస్త్రి, మహేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ, ఇన్కమ్ ట్యాక్స్ చెల్లింపులపై సభ్యులకు జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో అవగాహన పెంచడంతో పాటు వాట్స్ యాప్ గ్రూపు, జూమ్ మీటింగ్ ద్వారా సందేహాలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమ అసోసియేషన్ కు ల్యాండ్ కేటాయించాలని హరినాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

# 20 రోజులుగా రోడ్లపై మంచినీరు వృధా...

**బోయిన్ పల్లి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**హస్మత్ పేట్ ఎల్ బి నగర్ కొయ్యబస్తి ప్రధాన రహదారి నిత్యం వాహనాల రద్దీతో ఉంటుంది. ఇక్కడి ప్రధాన పైప్లైన్లో వాల్ లీకేజీ ఏర్పడి, గత 20 రోజులకు పైగా నీరు నిరంతరాయంగా ప్రవహిస్తోంది. విలువైన తాగునీరు ఇలా మురుగు కాలువల్లో కలసి పోతుండటం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం నీరు ప్రవహించడం వల్ల, అత్యంత రద్దీగా ఉండే ఈ రహదారి పూర్తిగా దెబ్బతింది. దీంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతూ గాయాల పాలవుతున్నారు.



## నాగారం నుండి ఇతర ప్రాంతాలకు కుసుమ నూనె దిగుమతి చేయాలి.

### - చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,



**ధారూర్,అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగారం గ్రామం లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్ ను మంగళవారం ప్రారంభించేందుకు వచ్చిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో భారతీయ నూనె గింజల సంస్థవారు మేలు రకమైన నువ్వులు,కుసుమలు వంగడాలను ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నాగారం గ్రామం కుసుమలకు హబ్ గా మారి ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలు దిగుమతి చేసుకునేలా మారాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్ కుమార్, సురేష్,ఝాన్సీ రాణి,ఫీల్డ్ అసిస్టెంట్ తేజశ్రీ, నియోజకవర్గ నాయకుడు వడ్ల నందు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ కుమార్,నాయకులు కావలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి,

### - బీజేపీ సీనియర్ నాయకులు వడ్ల వెంకటేశం చారి,



**ధారూర్ అక్టోబర్ 14( ప్రజా జ్యోతి )** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ అధ్యక్షులు ఆర్,కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో బీసీ సోదరులు మన హక్కుల సాధన కొరకై తెలంగాణ రాష్ట్ర బంద్ లో బీసీ నాయకులు విద్యార్థి సంఘాలు కుల సంఘాలు ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు వడ్ల వెంకటేశం చారి,కోరారు.

## ఎంబిబీఎస్ సీట్ సాధించిన బి వాసవి



**బషీరాబాద్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మాల్కన్ గిరి గ్రామానికి చెందిన అడ్వొకెట్ నర్సప్ప శంకరమ్మ కూతురు పదవ తరగతి తాండూర్ చైతన్య, ఇంటర్మీడియట్ హైదరాబాద్ చైతన్య లో చదివిన బి. వాసవీ కు జాతీయ స్థాయిలో నీట్ పరీక్ష లో 400 మార్కులు సాధించగా కౌన్సెలింగ్ లో భువనగిరి ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఎంబీబీఎస్ సీటు పొందటం తో గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు. వీరిది ఉమ్మడి కుటుంబం ఒకరు పీజీ జనరల్ సర్జరీ, బిఎస్సి అగ్రికల్చర్, ఎం ఈ డి ఉన్నత చదువులు చదివిన కుటుంబాన్ని గ్రామానికి మంచి పేరు తెచ్చారని గ్రామస్తులు అనుకుంటున్నారు.

# ఇసుక అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాయి%శీ%ట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ డి మైన్స్ సత్యనారాయణ , గ్రౌండ్ వాటర్ ఎ డి రవి, ఎ ఓ పర్వీన బేగం, డి సెక్షన్ సుపరింటెండెంట్ మున్నిర్, ఇ డి ఎం మహమూద్ , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య



**బషీరాబాద్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** వికలాంగుడు పై దాడి చేసిన బోయ వెంకటయ్యను వెంటనే అరెస్టు చేయాలని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ కార్యాలయం ముందు వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది

ఈ సందర్భంలో కాళ్ల జంగయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన రాజు గౌడ్ వికలాంగుడని ఇంటి పైకి వచ్చి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ రాజు గౌడ్ పై చేయి చేసుకోవడం భార్యకు అనరాని మాటలని భార్య చాతి పై గత నెల 30న బోయ వెంకటయ్య కొట్టడం జరిగింది అన్నారు. అదే రాత్రి 100కు డయల్ చేశారు స్పందన లేకపోవడంతో అర్ధరాత్రి పోలీస్ స్టేషన్కు వచ్చి వికలాంగుడైన రాజు గౌడ్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని బోయ వెంకటయ్య ఫిర్యాదు చేస్తే రాజు పై కేసు చేయడం ఎంతవరకు సమంజసంమని ప్రశ్నించారు. రాజు గౌడ్ భార్య అర్చన జుట్టు పట్టుకొని కొట్టిన వ్యక్తిపై ఎస్సై కేసు చేయకుండా వికలాంగుడైన రాజు గౌడ్ పై అతని భార్యపై దాడి చేసిన బోయ వెంకట్ పై కేసు నమోదు చేయాలని బోయ వెంకటయ్య మరియు అతని కుటుంబం నుండి రాజు గౌడ్ భార్య పిల్లల పై తన కుటుంబం పై ప్రాణాన్ని ఉందని ఎవరికి ఏం జరిగినా బోయ వెంకటయ్య బాధ్యుడని వెల్లడించారు. ఇట్టి కేసు పై ఎస్సై చేస్తున్న నిర్లక్ష్యపు వ్యవహార శాలి పై ఎస్పీకి,డీజీపీకి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ ప్రచార కార్యదర్శి వల్ల రాజు విజయ్ కుమార్ కార్యదర్శి, నాగార్జున, శ్రీనివాస్ చారి, మండల అధ్యక్షులు ద్యావరి నర్సింలు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు వి హెచ్పిఎస్ వికారాబాద్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర గౌడ్ ఎస్ రవికుమార్, శివకుమార్, సాయిలు ,రాములు, మహిళా అధ్యక్షురాలు జర్నమ్మ,

# నాగారం లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**ధారూర్,అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగారం గ్రామం లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్ ను మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ల కంటే మెరుగైన సేవలను అందిస్తూ ప్రజలకు చౌక ధరలలోనే అందిస్తున్న ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ అన్నారు. ఈ కార్యక్రమం లో పీజీఎం హెచ్టీడీ,విజయ్ కుమార్,జీఎం విఠల్ దుర్గాప్ర సాద్,జిఎం ఓ3 శివరాం ప్రసాద్,డీజీఎం గచ్చిబౌలి,మల్లేశ్వర రావు, ఏజీఎం వికారాబా ద్,మల్లికా బాబు,వికారాబాద్ ఎస్డీఈ మల్లికా బాబు,జెటిఓ వికారాబాద్ కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు వడ్ల నందు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ కుమార్,నాయకులు కావలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేట్ మండలంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ప్రారంభం

### - పశువైద్యాధికారి డా.గీత

**మో మిన్ పేట్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)** మోమిన్‌పేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ఉచిత గాలి కుంటు (ఎఫ్ ఎండీ) వ్యాధి నివారణ టీకా కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పశువైద్య సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గ్రామాల వారీగా పశువులకు టీకాలు వేయనున్నారు. నెల రోజుల పాటు సాగే ఈ టీకా కార్యక్రమం ద్వారా పాడి పశువుల్లో వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా ఉన్నదని ఆమె పేర్కొన్నారు. “గాలి కుంటు వ్యాధి సోకడం ద్వారా పశువుల పాల ఉత్పత్తి తగ్గడం, పాదాలు–నోటి గాయాలు వంటి సమస్యలకు దారితీస్తుందనీ ఆమె తెలిపారు. ఈ టీకా పూర్తిగా ఉచితం కాబట్టి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పశు వైద్య బృందాలు ముందస్తు షెడ్యూల్ ప్రకారం టీకా కార్యక్రమాన్ని అమలు చేయనున్నాయి.

